

# జ్ఞాపకాలు

«రాణి»

పౌర్ణమి... బీచ్ లో కూర్చుని, చంద్రుని తాకాలని ఎంతో పైకెగసిపడే అలలని చూస్తూ ఏదో ఆలోచిస్తూ వుండగా "మమ్మీ" అని తియ్యటి గొంతు వినిపించేసరికి అటు ప్రక్కకి తిరిగాను. ముద్దులు మూటగట్టే ఐదేళ్ళపాప వాళ్ల మమ్మీకి తను కట్టిన పిచ్చుకగూడు చూపిస్తోంది. ఆ పాపని చూసినవెంటనే ఎందుకో వాళ్ళమ్మని చూడాలనిపించి ఇంకా వెనక్కి తిరిగాను. వెంటనే ఆనందాశ్చర్యాలతో ఉక్కిరిబిక్కిరి అయ్యాను.

ఆవిడొక్క క్షణం నావేపు పరీక్షగా చూసి అంతలో తొందరగా నడుస్తూ నాదగ్గరకు వచ్చి "బాపూ బాగున్నావా!" అంది. చిన్ననాటి స్నేహితురాల్ని యిన్నేళ్ల తర్వాత కల్సుకున్నందుకు నా పేరు కూడా తను అంత బాగా గుర్తుంచుకున్నందుకూ, నాలో ఆనందం సముద్రతరంగాల్లా పొంగిపోయింది. తన కళ్లల్లోనూ అదే సంతోషం తొణికిసలాడింది. మా ఆలోచన ఏడు సంవత్సరాలు వెనక్కి మళ్ళింది.

*　　*　　*　　*　　*　　*

బాల్యం విడిచి యవ్వనంలో అడుగు పెడుతున్న రోజులు. కాని యింకా ఆ తెలియనితనం, చిలిపితనం, పూర్తిగా పోలేదు. ఆ సంవత్సరమే నేను అమ్మవాళ్ళని విడచి హాస్టల్లో వుంటున్నాను. కాలేజ్ లో పది రోజులు ఆలస్యంగా చేరాను కనుక తప్ప క్లాసులో అంతా క్రొత్తగా వుండేది. మా క్లాసులో ముగ్గురు ఆంగ్లోయిండియన్ అమ్మాయిలు వుండేవారు. కాని వారిలో ఒక అమ్మాయి మాత్రం నన్నెంతగానో ఆకర్షించింది. తెలివైన ఆ కళ్ళు, విశాలమైన నుదురూ, గడ్డం క్రింద సొట్ట చక్కటి ఒడ్డూ పొడవు—చాలా ముద్దుగా వుండేది. పేరు మేరీ. చాలా తెలివైనది. క్లాసులో అన్నిట్లోనూ తనే ఫస్టు. నాకు వీలుచిక్కినప్పుడల్లా క్లాసులో తన మొహంకేసే చూస్తూ కూర్చునేదాన్ని. నాకు తనంటే ఎందుకంత యిష్టమో నాకే తెల్సేదికాదు.

హైదరాబాద్ లో, నా ఫ్రెండు ఒకతె వుండేది. ఎప్పుడూ మా యిద్దరి అభిరుచులూ ఒకటిగానే వుండేవి అన్ని విషయాల్లోనూ. ఒకసారి తనకు ఉత్తరం వ్రాస్తూ, మేరీ గురించి వ్రాశాను. దీంతో ప్రారంభం అయింది అసలు కథ. అక్కడనుండి తను నాకొకటీ, మేరీకొకటీ ఉత్తరం వ్రాసింది హాస్టలుకు, మేరీ యింటి ఎడ్రస్సు తెలీక. నేను హాస్టల్లో వున్నందువల్ల ముందుగా నేను చూశా నా ఉత్తరాలు. తను మేరీకి ఏమి వ్రాసిందోనని, చదవకూడదనుకుంటూనే చదివేశాను కూడా. తీరా చదివాక సిల్లీగా వుందనిపించి, నా దగ్గిరే వుంచా నా ఉత్తరం. కానీ మేరీకొక ఉత్తరం వచ్చిందని తెల్సి ఒకమ్మాయి వెళ్లి తనతో చెప్పడం, మేరీ వచ్చి నన్నడగడం జరిగాయి. నేను యేం చెయ్యాలో తోచక, ఆ ఉత్తరం యిచ్చేసి, జరిగినదంతా చెప్పాను, తను మాటాడకుండా వెళ్లిపోయింది. ఆ తర్వాత ఏం జరుగుతుందోనని భయపడుతూనే క్లాసుకి వెళ్లాను. నేను వెళ్లేసరికి, జానెట్—మేరీ ఫ్రెండు, ఆ ఉత్తరం చదువుతూ, నన్ను చూసేసరికి దాన్ని చింపి ముక్కలు చేసేసింది. అప్పుడు చూడాలి నా బాధ. తను ఉత్తరం చింపేసినందుకు కాదు గానీ, నేనంతగా యిష్టపడే అమ్మాయికి నామీద కోపం వచ్చిందేమోనని. అప్పటినుండి తన మొహం చూడ్డానికే సిగ్గువేసి తప్పుకుని తిరిగేదాన్ని. ఆరాత్రే మొదటిసారి నేను హాస్టలు చేరిన తర్వాత బాధపడడానికి. నేనంతగా ప్రేమించే అమ్మాయికి నామీద కోపం వచ్చిందని అర్ధరాత్రి వెక్కి వెక్కి ఏడ్చాను తనకి కోపం వచ్చివుంటుందన్న అనుమానానికే ఎందుకంత బాధపడ్డానా అని యిప్పుడనుకుంటాను. కాని ఆ వయస్సులో, ప్రతీ చిన్న విషయానికి అట్లాగే బాధపడేదాన్ని.


నేను తప్పుకుని తిరగడం చూసి నాకు తనమీద కోపం వచ్చిందనుకొని (నాకీ సంగతి తర్వాత తెలిసింది) చిలిపి పనులు చేస్తూ వుండేది. నన్ను మా

తెలుగు (ఫెంచ్)సంతా, సన్నగా, పొడుగ్గా బాపూ, వేసిబొమ్మలా వుంటానని 'బాపూ బొమ్మ'! అని పిలిచేవారు. మారీ ఈ సంగతి ఎట్లాగో తెలుసుకుంది. నన్ను వెనక నుండి వచ్చి రాని తెలుగువుచ్చారణతో 'బాపూ బొమ్మా!' అని పిలుస్తూ వుండేది. స్లిప్పర్స్ బయట విడిచి టెన్నిస్ కోర్టులోకి వెళితే అవితీసి దాచేసేది. హాస్టల్లో నాతో వుంటున్న వసుధతో మారీ చాలా చనువుగా వుండేది. మారీకి నామీద కోపంగా వుండదనే వుద్దేశంతో, వాళ్ళు రూమ్ కలిసి వున్నప్పుడు తప్పించుకు తిరిగేదాన్ని, కాని మారీ నన్ను మరో విధంగా అర్థంచేసుకుంది. ఇంతలో సంక్రాంతి వచ్చింది. కాలేజీకి మూడు రోజులు సెలవు లిచ్చారు. ఆ ముందు రోజు సాయంత్రం నేను, మా వసుధ మెస్ నుండి వస్తూంటే మారీ సైకిలు వేసుకొని ఎదురు పడింది. వసుధనుమాత్రం 'హేపీ పొంగల్' విష్ చేసి వెళ్ళిపోయింది. నేను వసుధ ప్రక్కనే వున్నందుకైనా నన్ను విష్ చేస్తుందనుకున్న నాకు, నిరాశే ఎదురైంది. ఆ సాయంత్రం అంతా మూగగా గడిపేశాను. "ఎప్పుడూ చిందులు వేస్తూ వుంటావు. ఈ రోజు అట్లా వున్నావే!" అని వసుధ రెండు మూడు సార్లడిగి, జవాబురాక వూరుకుంది. ఆ వయస్సులో నా మనస్సు ఎందుకంత సున్నితంగా వుండేదో అర్థం కాదు.

అంతకు క్రితం రాత్రి మారీ తనకొక దానిమ్మపండు యిస్తానందనీ, తననీ జానెట్ ని తీసికోమందనీ, వసుధ నాతో చెప్తూ, నాక్కూడా కొంచం యిస్తానంది. నేను మాట్లాడకుండా వూరుకున్నాను. అంతలో నా రూముకు వస్తున్న జానెట్ వసుధ మాటలు వింది. మర్నాడు తను వెళ్ళి మారీతో తమాషాకు. నువ్విచ్చే పండు, వసుధ, రాణీ మాత్రం తీసుకుంటారట! అని చెప్పిందిట. మారీ వచ్చి 'వసుధనూ, నిన్నూ జానెట్ నీకదా తీసికో మన్నాను పండు' అని అడిగిందట. ఈ జరిగిందంతా, ఆ రాత్రి రోల్ కాల్ కి వెళ్ళినప్పుడు వసుధ నాతో చెప్పింది. అసలే ఆ సాయంత్రం మారీ నన్ను విష్ చెయ్యలేదని అదోలా వున్న నాకు, ఈ సంగతి వినగానే తనకింకా నా మీద






# పెద్ద సైజు
# గోద్రెజ్ నం.1
మొదటి కూరగాయల నూనె టాయిలెట్ సబ్బు — మరి యిప్పటికి అన్నిటిలోనూ శ్రేష్ఠమైనది.




అసాధారణమైన గులాబిల పరిమళము.

గోద్రెజ్ సబ్బులలో అత్యుత్తమ నామము

## పేరుని చదవదగ్గవి
**జీవితరహస్యాలు:** ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్తరహస్యాలున్నాయి. వెల రు. 3-50.
**యువతి:** యువతులను గురించి మీ రెప్పుడు కని విని ఎరుగని అనేక కుతూహలవిషయాలమయం. వెల రు. 3-50.
**సంతానం:** దాంపత్య జీవితాన్ని గడుపుతూ కూడా సంతాన నిరోధానికి 60 నవీనమార్గాలు. వెల రు. 3-50.
వీటి రచన ఎ. ఎస్. మూర్తి, M. A.
డబ్బు ముందుపంపనవుసరంలేదు. పోష్టుఖర్చు ఉచితం. దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్రకుతుతిరం, వా స్తే.వి. వి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును.
SWASTIK

# జ్ఞాపకాలు

కోపం పోలేదన్న భావంతో వెంటనే కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి. నాలో అదేమి దౌర్బల్యమో? ఎంత ఆపుకుందామని ప్రయత్నించినా, ప్రతీ చిన్న విషయానికీ కళ్ళల్లో నీళ్ళు తిరిగేవి. వసుధతో నా ఆటెండెన్సు యిమ్మని చెప్పి, పైకి వెళ్ళిపోయాను. వసుధ ఏమీ అర్థంకాక తెల్లబోయి చూస్తూవుంటే పైకివెళ్ళి, మొహం కడుక్కొని, ఎప్పటిలాగే వసుధ రూములో కూర్చొని చదవడానికి ప్రయత్నిస్తున్నాను. అంతలో వసుధ, జానెట్ వచ్చారు. చేతిలో దానిమ్మపండును వాళ్ళు మూడు భాగాలు చేస్తూవుంటే చూస్తూ వూరుకున్నాను. జానెట్ తన భాగం తీసికొని వెళ్ళిపోయాక, నేను ఆ పండు తీసుకోలేనని, నన్ను బలవంతం చెయ్యొద్దనీ వసుధని బ్రతిమాలుకున్నాను. కారణం ఏమిటంది. యేం చెప్పడం? నాకు ఆ పండంటే చాలా యిష్టమని ముందే తెలిసి వుండడంవల్ల, పండు యిష్టంలేదని చెప్పినా నమ్మదు. రోల్ కాల్ కి వుండకుండా ఎందుకు పైకి వచ్చేశావని అడిగింది. ఆ సంగతి మర్చిపోవాలని ప్రయత్నిస్తున్న నేను, వసుధ ఆ సంగతి అడిగేసరికి ఎక్కడలేని దుఃఖం ముంచుకొచ్చి, తన ఎదురుగానే వెక్కి వెక్కి ఏడ్వసాగాను. వసుధ రూము తలుపులు వేసివచ్చి, నన్ను అనునయించడానికి ఎంతో ప్రయత్నించింది. కాని నేనెందుకేడుస్తున్నానో తనకి బోధపడితేగా. అసలు ఇప్పుడు నాకే ఆశ్చర్యం వేస్తుంది, నేనెందుకంతగా ఏడ్చానా అని. వసుధతో, కారణం నాకే తెలీదని చెప్పాను. తను నమ్మలేదు, కాని యిక వేరే ఏమీ చెయ్యలేక, మేరీ నడిగే కారణం తెల్సుకుంటానని చెప్పి, అప్పుడే కూర్చుని మేరీకి వుత్తరం వ్రాయడం మొదలుపెట్టింది, నేనెంత బ్రతిమాలినా వినకుండా. ఇక అప్పుడు నా స్థితి చూసి వుండాలి. అసలు యిప్పటికే మేరీకి నామీద కోపంగా వుంది. ఈ వుత్తరం చూస్తే నా గురించి ఏమనుకుంటుందోనని ఎంతో భయపడ్డాను. వసుధను ఎంతో బ్రతిమాలగా, పాపం, "సరే! ఈ వుత్తరం పోస్టు చెయ్యను కాని, మేరీ కాలేజ్ కి వచ్చాక తనతో అంతా చెప్పి కారణం తెల్సుకుంటా" నంది. ఇప్పుడు చూడవచ్చులేఅని నేను అంతటితో వూరుకున్నాను. ఆ మర్నాడే సంక్రాంతి. ఉదయాన్నే గుడికి వెళ్ళివచ్చి జరిగినదంతా మర్చిపోవడానికి ప్రయత్నిస్తూ ఆ రోజంతా సరదాగానే గడిపాను.

కాలేజ్ తెరిచారు మళ్ళీ, మూడురోజుల సెలవుల తర్వాత. కాలేజీకి వెళ్ళేముందు వసుధను మరొక్కసారి బ్రతిమాలుకున్నాను మేరీతో జరిగినదేమీ చెప్పొద్దని. కాని తను వింటేగా! క్లాసు అయిపోయిన తర్వాత అంతా చెప్పడం మొదలుపెట్టింది. అది చూసి తర్వాత మేరీ నన్నేం అనుకుంటుందోనని భయంవేసి, మధ్యాహ్నం రూముకు వెళ్ళకుండా, భోజనం చెయ్యకుండా ఎవ్వరికీ కనుపించకుండా అక్కడక్కడా తిరిగి, మెల్లగా సాయంత్రానికి రూము చేరుకున్నాను. వసుధ 'కోపం వచ్చిందా?' అని అడిగింది. నేను జవాబు చెప్పలేదు. ఆ మర్నాడు క్లాసుకి వెళ్ళి తనకి నా మొహం ఎట్లా చూపించడం? అని క్లాసుకి వెళ్ళలేదు, మా వసుధ ఎంత బ్రతిమాలినా. కాని ఎన్నిరోజులని అట్లా క్లాసు మానేయగలను? ఆ మర్నాడు మామూలుగా వెళ్ళానుకాని విశేషం ఏమీ జరగలేదు క్లాసులో. ఆ సాయంత్రం వసుధ ఏవో స్వీట్సు పెట్టింది. అమ్మ ప్రేమతో పెట్టినట్టుగా ఎంతో బావున్నాయా స్వీట్సు. మాట్లాడకుండా తినేశాను. ఆ రాత్రి అసలు సంగతి బయటపెట్టింది వసుధ, ఆ స్వీట్సు మేరీ నాకిమ్మని చెప్పియిచ్చి, తను యిచ్చినట్టుగా ముందుగా చెప్పొద్దందిట. ఈ సంగతి నన్ను ఆనందాశ్చర్యాలతో ముంచెత్తింది. ఏమిటో అప్పటి నా స్వభావం? ఆనందాన్ని పట్టలేకపోయేదాన్ని, విచారాన్ని ఆపలేకపోయేదాన్ని. ఎంతమంచిది మేరీ అనుకున్నాను మనస్సులో. తనిచ్చినందువల్లే కాబోలు అంతతియ్యగా వున్నాయా స్వీట్సు అనిపించింది. ఇందు వ్రాసిన వుత్తరం తను చింపేసినందువల్ల నాకు కోపం వచ్చిందనీ, అందుకే నేను తనిచ్చిన దానిమ్మపండు తీసుకోలేదనీ అనుకుందట మేరీ. ఈ సంగతి చెప్పిందిట మా వసుధతో ఆరోజు. ఇన్నాళ్లూ తనకి నామీద కోపం వచ్చిందని అనుకుంటున్న నాకు ఈ సంగతి వినగానే మనస్సు ఎంతో తేలికపడినట్లైంది. మేరీకి నేనంటే ఎప్పుడూ మంచి అభిప్రాయంవుండి, నేనంటే యిష్టంవుండేలా చెయ్యమని ఒకసారి దేవుణ్ణి ప్రార్థించిన సంగతి జ్ఞాపకం వచ్చింది. అన్నిరోజుల తర్వాత, ఆరోజు హాయిగా నిద్రపోయాను, 'ఎప్పుడు తెల్లవారుతుందా', 'ఎప్పుడు మేరీని చూస్తానా' అనుకుంటూ.

అనుకున్న మర్నాడు రానే వచ్చింది. తొందరగా స్నానం అవీ ముగించుకుని, సిద్ధమయ్యాను కాలేజీకి వెళ్ళడానికి. కానీ ఆ రోజు ప్రాక్టికల్సుండడంవల, మేరీ వేరే బాచ్ లో వుండడంవల్ల, తనని కల్సుకోవడానికి వీలుకాలేదు. ఆ రోజు

సాయంత్రం, ఫౌంటెన్ ప్రక్కన కూర్చుని. తనూ ఊర్మిళా కబుర్లు చెప్పుకుంటూవుంటే, నేను వెళ్ళి "చాలా థేంక్సు మారి స్వీట్సు యిచ్చినందుకు. చాలా బాగున్నాయి" అని చెప్పాను. "అది సరే, నువ్వెందుకు కంతిగా ఏడ్చావు?" అని అడిగింది. నాకు సిగ్గువేసి వేరే ఏం చెప్పాలో తోచక 'నీతో చెప్పొద్దంటే మనస్సనీ కేంగుకు చెప్పాలి?" అని పరిగెత్తుతూ వెళ్ళిపోయాను, తను వెనకనుండి నవ్వుతూ వుంటే.

ఆ తర్వాత సరదాగానే గడిచాయి రోజులు. అంతలో పరీక్షలొచ్చాయి. అందరూ ఎంతో కష్టపడి చదువుతున్నారు. అప్పటికి పరీక్షలింకా రెండు రోజులున్నాయి. పరీక్ష ముందురోజు నా పుట్టినరోజు కావటంచేత, ఆరోజు సరిగా చదవడానికి వీలవుతుందా లేదోనని ఆరోజే సాయంత్రం ఎప్పటిలాగే ఫౌంటెన్దగ్గర కూర్చుని శ్రద్ధగా చదువుతున్నా. అంతలో అక్కడికి వసుధ వచ్చింది చేతిలో ఒక ఉత్తరంతో. దస్తూరీ చూడగానే అది మారి వ్రాసిందని తెల్సిపోయి, ఎంతో సంతోషంగా చదవటం మొదలు పెట్టాను. మారి ఆ మర్నాడు నర్సింగ్ స్కూళ్లో చేరు. మా యిద్దరికీ ఎం ప్రాప్తానని. పరీక్షలు బాగా వ్రాయమని వ్రాసింది. ఎంత మంచి మనస్సు! కాని ఉత్తరంలోని ఆఖరి పేరా చదివేసరికి కళ్లలో నీళ్లు నిలిచాయి. వచ్చే సంవత్సరం తనతో విడిపోవాలి అని ఎంతో విచారంగా వుండే, మారి ఆటోగ్రాఫ్లో ఏదో వ్రాశావా మూడ్లో. అది 'సెంటిమెంటల్' గాను, పెర్సనల్ గాను వుంది. నా ఆటోగ్రాఫ్ అంటే ఏమనుకుంది?' అని వ్రాసింది. ఇది చదివాక అసలు తన ఆటోగ్రాఫ్లో ఎందుకు వ్రాశానా అని బాధపడ్డాను. అక్కడినుండి యింటికి వెళ్ళిపోయి చదవడానికి ప్రయత్నించాను. కాని కన్నీళ్లు ఆగలేదు. అమ్మా వాళ్ళూ బడి నించి వచ్చి, పరీక్ష ముందుకూడా చదువుకోకుండా యిదేమిటి! అని కష్టం వేసింది. ఇక ఆ రాత్రి నిద్రపోలేదు. భోజనం లేదు. మర్నాడు పుట్టినరోజు ఎట్లా గడుస్తుందోనని భయపడుతూ నిద్రపోయాను.

మర్నాడు తెల్లవారుఝామునే లేచి, కొత్తబట్టలు కట్టుకొని కాలేజ్ వెనకనే వున్న గుడికి వెళ్ళాను మా వసుధను తీసుకొని. అక్కడనుండి వచ్చాక మనస్సు ఎంతో ప్రశాంతంగా వుంది. వచ్చిన వెంటనే మా కమల, వసుధ, రెండు పాకెట్లు చేతిలో పెట్టారు 'హేపీ బర్త్ డే' అంటూ. మారీ ప్రెజెంటని చెప్పి యింకొక పాకెట్టు నా చేతిలో పెట్టింది వసుధ. మారీ ప్రెజెంట్లు ఎంతో బాగున్నాయి. కాని దానికంటె వాళ్ళు ఏమనస్సుతో అవి నాకిచ్చారో అది నన్ను ముగ్ధురాలిగా చేసింది. క్రితం సాయంత్రం వున్న విచారం అంతా పోయి దాని స్థానే అంతకు పదింతలు సంతోషం కల్గించిందా దినం. ఏమిటో మారి ఏం చేసినా అట్లాగే జరిగేది. ముందు బాగా ఏడిపించి, ఆ తర్వాత అంతకు రెట్టింపు ఆనందాన్నిచ్చేది. కష్టసుఖాలు. ఒక నీడల్లా ప్రక్క ప్రక్కనే వుంటాయి

34-వ పేజీ చూడుడు





# ఫెన్సిక్

సామాన్య మందులకంటె

**అతి వేగంగా పనిచేయును**

* అత్యధిక ఉష్ణమును తగ్గించుతుంది.
* నొప్పులను బాధలను నివారించుతుంది.
* నీరసమును నిరోధించుతుంది.




జ్ఞాపకముంచుకోండి—ఎల్లప్పుడూ ఫెన్సిక్ సిద్ధంగావుంచుకోండి

(2 బిళ్లలుగల కవరులో దొరుకుచున్నది)

ఫెన్సిక్-చాలా నరితూకమైన సూత్రము-ఫెన్సిక్

PHY-6C-TEL

# జ్ఞాపకాలు

(27-వ పేజీ తరువాయి)

జీవితసత్యం అప్పుడు ఆవిధంగా నిరూపితం అయ్యిందనిపిస్తుంది నాకు.

ఆ సంవత్సరం ఆఖరు సారిగా చూసిన మారీ మొహం ఇప్పటికీ అట్లాగే నా కళ్లల్లో వుంది. నా పరీక్షలైపోయాయి కాని తన కింకా అవుతున్నాయి. ఆ సాయంత్రమే నా ప్రయాణం పూరికి. అందువల్ల ఆవుదయం షాపింగ్‌కు బయలేరాను. మారీ పరీక్ష వ్రాసి యింటికి వెళ్లిపోయేలోగా తను చేస్తే యాలనే వుద్దేశంతో. కాని బజారుకి వెళ్తే అనుకున్న టైముకి తిరిగి రావడం కష్టం. అందులోనూ ఆడవాళ్ళం. షాపులో నే ఒంటిగంట అయింది. అవసరానికి టాక్సీకూడా దొరకలేదు. మారీ అప్పుడే యింటికి వెళ్లి వుండకూడదని మనస్సులో ప్రార్థించుకుంటూ, ఎట్లాగో అవస్థపడి కాలేజ్ చేరుకున్నాను. నా అదృష్టం! అదే ఆఖరుపరీక్ష కావడంవల్ల ఊర్మిళా, వసంతా తనూ కలిసి కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు. నేనుకూడా వాళ్లతో కబుర్లుచెపుతూ ఎంతో సేపు అక్కడే కూర్చుండిపోయాను. చివరికి బరువైన మనస్సుతో తనదగ్గర సెలవుతీసికొన్నాను. ఆ తర్వాత ఎప్పుడూ ఆ మొహం నా కళ్లల్లో మెదిలేది ఇన్నాళ్లకి మళ్ళీ తనని కల్సుకున్నాను. కాని మొహం ఏమీ మారలేదు. నాకు తను ఎప్పటి మారీయే

* * *

ఇంతలో పాపమాటవిని యిద్దరం మా ఊహాజగత్తునుంచి వూడిపడ్డాం. ఆ పాపవి అన్నీ మారీ పోలికలే. ఆ కళ్ళల్లో అదే తియ్యదనం, అదే చిలిపితనం. ఎవ్వరినైనా యిట్టే ఆకర్షించగల శక్తి. ఇంతలో చీకటి పడిందని యిద్దరం లేచాం. మాయింటికొకసారి రమ్మని, ఎడ్రస్సు యిచ్చి ఎంతో ప్రేమతో పిలిచింది మారి తప్పకుండా వస్తానని మాటిచ్చాను. ఏ బరువూ బాధలూ లేని ఆ లేత వయస్సులో చిగురించిన మా స్నేహలత. యిన్నేళ్ళ తర్వాతనైనా ఎంతటి మధురానుభూతి కల్గించింది! మేం యిద్దరం ఆ సంగతులన్నీ జ్ఞాపకం చేసికొని, చిన్నపిల్లలమే అయ్యాం ఆ కాస్సేపూ. ఆ స్నేహానికి సాటియైనది యింకేదీ లేదనుకుంటూ నేను యింటికి బయల్దేరాను. ★





మిచ్చెల్స్

**కిసాన్** పానీయాలు*

ఆరంజి స్క్వాష్ - లెమన్ స్క్వాష్ - లెమన్ బార్లే - ఆరంజి బార్లే - మామిడి స్క్వాష్ - గ్రేప్ ఫ్రూట్ స్క్వాష్ - లైంజూస్ కార్డియల్ మొదలైనవి.

మధురమైన ఈ పండ్ల పానీయం వారి కెంత బాగుంటుందో మీరే తెలుసుకోవచ్చును. మంచి పండ్ల రసాలతో చేయబడిన ఈ పానీయాలను సంవత్సరం పొడుగూన సేవింపవచ్చును. ఇవి మీ కుటుంబానికికూడ తగినవి. ప్రతి ఆదివారం తప్పకుండ తీసుకోండి. ఎల్లప్పుడు ఒక సీసా ఇంట్లో ఉంచుకొనండి.

*ఫలములు, కాయల ఉత్పత్తులకు భారత ప్రభుత్వంచే జరుపబడిన అఖిలభారత ద్వితీయ పోటీ ప్రదర్శనంలో కిసాన్ తయారుచేసిన పానీయములకు ఒకటవ రెండవ బహుమతులు ఇవ్వబడినవి.

కిసాన్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, బెంగుళూరు.





# రాసలీల

పక్కల ఊళ్ళనుంచి తండోపతండాలుగా తిరణాల జనం వచ్చి ఈ నాటకం చూసి ఆనందిస్తారు.

ఈ పవిత్ర నాటకంలో పాల్గొనే నర్తకగణులకు ఒక విచిత్ర విశ్వాసం ఉంది: రాసలీల ప్రదర్శనం జరిగేటప్పుడు శ్రీకృష్ణ భగవానుడే స్వయంగా విచ్చేసి కొన్ని సహస్రాబ్దాల క్రితం ఎన్నడో తాను జరిపిన నృత్యకేళిలో భక్తులతో కలిసి పాల్గొంటాడని వీరు నమ్ముతారు. ★

—శ్యామసుందర చౌధురి.